కేంద్ర మంత్రులకు బీజేపీ నేతల శుభాకాంక్షలు


బండి సంజయ్‌ని సన్మానిస్తున్న అందెల

సరూర్‌నగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రి పదవులు దక్కించుకున్న ఎంపీలు బండి సంజయ్, జీ.కిషన్‌రెడ్డిలకు పలువురు బీజేపీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అం దెల శ్రీరాములుయాదవ్, కొలన్ శంకర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, రమేశ్‌గౌడ్ తదితరులు సోమవారం ఢిల్లీలో వారిని కలిసి బొకేలు అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

మంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌లకు సన్మానం


కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న కార్పొరేటర్లు మధుసూదన్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు

చంపాపేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన జీ.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి ఢిల్లీలో వారి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎంపీలు రఘునందన్‌రావు, ఈటల రాజేందర్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. కార్యక్రమంలో మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, నాయకులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కళ్లెం రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే రంగారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ బిల్ కలెక్టర్లు

ఎమ్మెల్యేకు మున్సిపల్ బిల్ కలెక్టర్ల వినతి

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ బిల్ కలెక్టర్లు సోమవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. బిల్ కలెక్టర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. పది ఏళ్ల క్రితం గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలుగా ఏర్పడిన తర్వాత తామంతా మున్సిపాలిటీల్లో బిల్ కలెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోలేదని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో చాలీ చాలనీ జీతాలతో పని చేస్తున్న తమకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్ చేసేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, అంజలీ, రంజిత్, నాగమణి, మంజు, ప్రవీణ్‌కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు: కార్పొరేటర్

కొత్తపేట, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మారుతీనగర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మారుతీనగర్‌లో పర్యటించారు. కాలనీలో పాత డ్రైనేజీ పైప్‌లైన్ల స్థానంలో ఎక్కువ సామర్థ్యం గల పైప్‌లైన్లు వేయాలని, చైతన్యపురి తదితర ఎగువ ప్రాంతాల వరదనీరు తరచూ ఇళ్ల ముందు నిలుస్తోందని కాలనీ ప్రతినిధులు కార్పొరేటర్‌కు విన్నవించారు. సంబంధిత అధికారులను సంప్రదించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మల్లేష్, ప్రతినిధులు కామేశ్వరరావు, అనిత, వాణి, కోటేశ్వరరావు, జనార్దన్‌రెడ్డి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి

- అధికారులకు కాంగ్రెస్ వినతి


నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు


ఎల్బీనగర్ : సరూర్‌నగర్ గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 160లోని దాదాపు రెండు కోట్ల విలువ గల ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కాంగ్రెస్ నాయకులు రెవెన్యూ అధికారులను కోరారు. సోమవారం సరూర్‌నగర్ మండల నాయబ్ తహసీల్దార్ ఆదిత్యకు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ నాయకులు బేర బాలకిషన్, నల్లెంకి ధన్‌రాజ్‌గౌడ్, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు బోయిని శంకర్‌యాదవ్ మాట్లాడుతూ సర్వే నంబర్ 160లోని ఖాళీ స్థలంలో గతంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ బోర్డు పెట్టారని అన్నారు. దాదాపు రెండు కోట్ల విలువైన ఆ స్థలంపై కన్నేసిన భూ కబ్జాదారులు ఎన్నికల సమయంలో అదను చూసుకుని బోర్డు తొలగించి ప్రహరీ ఏర్పాటు చేశారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.


రైస్‌మిల్లు పొల్యూషన్‌పై బ్లాసమ్ సిటీ కాలనీ సంఘం నాయకుల సమావేశం

రైస్ మిల్లు పొల్యూషన్ నుంచి కాపాడండి

హయత్‌నగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): అన్మగల్ హయత్‌నగర్‌లోని ఆలూరికాలనీ సమీపంలో ఉన్న రైస్ మిల్లు వల్ల తీవ్ర పొల్యూషన్ ఏర్పడుతుందని బ్లాసమ్ సిటీ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. పొల్యూషన్ తగ్గించుకోవాలని రైస్‌మిల్లు యజమానులకు చెప్పినా పట్టించుకోవడం లేదని తెలిపారు. పొల్యూషన్ వల్ల కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇటీవల కాలనీకి కొత్తగా వేసిన తాగునీటి పైపులైన్ మీదుగానే మిల్లుకు వచ్చే భారీ వాహనాలు వెళ్తున్నాయని దీంతో పైపులైన్ వాలు పగిలే అవకాశం ఉందన్నారు. మిల్లుకు వచ్చే వాహనాల వల్ల విపరీతంగా దుమ్ములేస్తుందన్నారు. రైస్‌మిల్లు పొల్యూషన్‌పై అధికారులకు ఫిర్యాదు చేయడానికి ఆదివారం సంక్షేమ సంఘం నాయకులు తీర్మానించారు. భారీ వాహనాలు కాలనీ వైపు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రైస్‌మిల్లు యాజమాన్యం పద్ధతి మార్చుకోకపోతే మిల్లు వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బ్లాసమ్ సిటీ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జై భారత్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, ప్రభాకర్, కృష్ణ, విజయ భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి


ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

అబ్దుల్లాపూర్‌మెట్ : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకుడు ఏర్పుల నర్సింహ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హయత్‌నగర్‌లోని ఎంఈవో కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సింహ మాట్లాడుతూ పాఠశాలలకు వేసవి సెలవులు ముగిసి తిరిగి ఈనెల 12న పునః ప్రారంభమవుతున్న మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఏడాది బిల్లులను ప్రభుత్వం చెల్లించలేదన్నారు. అక్టోబర్ నుంచి బిల్లులు రాకపోవడంతో కార్మికులు అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్స్ ప్రారంభమవుతున్న దృష్ట్యా పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు లక్ష్మమ్మ, నిర్మలమ్మ, అలివేలు, మంజుల, నాగమణి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలకు అడ్డా.. బీఎన్‌రెడ్డినగర్ గడ్డ

- బల్దియా ఆదాయానికి గండి..
- చేతివాటం ప్రదర్శిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, చైన్‌మెన్లు
- అనుమతులు లేకున్నా యథేచ్ఛగా నిర్మాణాలు


గాయత్రినగర్‌లో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లు

వనస్థలిపురం, జూన్ 10(ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలకు అడ్డాగా బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ నిలుస్తోంది. అక్రమ నిర్మాణాలను అరికట్టి.. అక్రమంగా నిర్మిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులే తమకు రావాల్సిన వాటాను తీసుకుని చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో బల్దియా ఆదాయానికి గండి పడుతుందని కాలనీవాసులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాలతో కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నా.. టౌన్‌ప్లానింగ్ వ్యవస్థలో లోపాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అక్రమ నిర్మాణాలతో ఇప్పటికే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతున్నా కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు, చైన్‌మెన్లు, ఇతర సిబ్బందిపై సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి, హయత్‌నగర్ డివిజన్లలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇదే విషయంపై ఎవరైనా మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేస్తే సదరు నిర్మాణదారులకు నోటీసులిస్తున్నామని దురుసుగా జవాబు ఇస్తున్నారు. చిన్న, చిన్న లోపాలున్న భవనాలపై తమ ప్రతాపం చూపే టౌన్ ప్లానింగ్ అధికారులు యథేచ్ఛగా సాగే బహుళ అంతస్తులపై సీత కన్ను వేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అనుమతులు లేకున్నా.. ఆగని అక్రమ నిర్మాణాలు..

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్, ఎస్కేడినగర్, బీఎన్‌రెడ్డినగర్, ఎన్జీవోస్‌కాలనీ, సిరిపురం కాలనీ, సాగర్ కాంప్లెక్స్, సాయిరాం కాలనీల్లో 2008 నుంచి ఇక్కడ భూములకు అప్పటి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు రెండువేల పైచిలుకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ఇది కేవలం టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి వల్లనే సాధ్యమైందని పలువురు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్‌లోని ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ఏజెంట్లుగా పెట్టుకుని సదరు నిర్మాణదారుల వద్ద లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సదరు నిర్మాణదారులు టౌన్‌ప్లానింగ్ అధికారులతో కుమ్మక్కై గృహనివాస అనుమతులు తీసుకుని, వాణిజ్య సముదాయాలు నిర్మిస్తుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం పూర్తి విచారణ జరిపించి అందుకు ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల అవినీతితోనే అక్రమ నిర్మాణాలు



టౌన్‌ప్లానింగ్‌లో కొంత మంది అధికారులు, సిబ్బంది కారణంగా కాలనీల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. తమ కాలనీల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తే నోటీసులు ఇస్తున్నామని దురుసుగా సమాధానం చెబుతున్నారు. సెట్‌బ్యాక్‌లు లేని అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని సంబంధిత అధికారులకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు, చైన్‌మెన్లపై సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

\- జి.జగన్, బీఎన్‌రెడ్డినగర్‌కాలనీ

అక్రమ నిర్మాణాలకు పాల్పడితే చర్యలు తప్పవు

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు. అనుమతులు లేని చోట జరిగే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటాం. అక్రమ నిర్మాణాలను తమ దృష్టికి తీసుకవస్తే సాధ్యమైనంత వరకు వాటికి నోటీసులు అందజేసిన అనంతరం కూల్చివేతలు చేపడతాం.

\- పావని, ఏసీపీ, టౌన్‌ప్లానింగ్ విభాగం, హయత్‌నగర్ సర్కిల్

ఆగిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం: మేయర్


అధికారులతో సమీక్షిస్తున్న మేయర్ పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): వెంట వెంటనే అమల్లోకి వచ్చిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల కోడ్ కారణంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తొందరగా పూర్తి చేయడానికి చర్య లు తీసుకోనున్నట్టు మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి పేర్కొన్నారు. బడంగ్‌పేట్‌లో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సోమవారం తన ఛాంబర్‌లో డిప్యూటీ మేయ ర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ రఘునాయక్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడ్‌కు ముందు జరిగిన కౌన్సిల్ సమావేశంలో చేసిన తీర్మానాలపై చర్చించారు. అప్పట్లో చేసిన తీర్మానాలు ఎన్ని.. వాటికి ఎన్ని నిధులు కేటాయించారు.. వాటిలో ఏయే పనులు ఏయే దశల్లో ఉన్నాయనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేయర్ పారిజాతారెడ్డి మాట్లాడుతూ గతంలో దాదా పు రూ.40కోట్ల విలువైన పనులకు కౌన్సిల్‌లో తీర్మానాలు చేశామని, అందుబాటులో ఉన్న బడ్జె ట్ ఆధారంగా రూ.12కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని, సదరు పనులను త్వరలో ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరు నెలలుగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పనులను పూర్తి చేయలేకపోయామన్నారు. టెండర్లు పిలవని పనులకు సైతం త్వరలోనే టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగిస్తామని ఆమె చెప్పారు. రానున్న వర్షాకాలం నేపథ్యం లో నాలాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి వరద నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని సూచించారు. ఎస్ఎన్‌డీపీ విభాగం అధికారులు పెండింగ్‌లో ఉన్న నాలాల నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని సూచించారు. మునిసిపల్ డీఈఈలు జ్యోతీరెడ్డి, యాదయ్య, ఏఈలు బిక్కూనాయక్, వినీల్‌గౌడ్, మేనేజర్ నగేశ్‌బాబు, ఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐ యాదగిరి, డీఈఈ హరీశ్ పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ. 20 కోట్లు

- ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ నియోజకవర్గంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి జలమండలి నుంచి రూ. 20 కోట్లు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డిని ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో దాదాపు 80 కిలోమీటర్ల మేర నూతన తాగునీటి పైప్‌లైన్ పనులతో పాటు దాదాపు 50 కోట్ల భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా పలు కాలనీలలో మిగిలిపోయిన పనులకు భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం కోసం జలమండలి ద్వారా సుమారు రూ.20 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఎండీ వాటికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అన్నింటికి కలిపి అదనంగా రూ. 40 కోట్లు మంజూరు చేయాలని ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఆ నిధులు మంజూరు చేశారని ఆయన అన్నారు. పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. నిధులు మంజూరు చేసినందుకు జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అనంతుల రాజారెడ్డి, కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయక్, అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ర్యాంకర్‌కు సన్మానం

హయత్‌నగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్‌లోని తెలంగాణ ఆదిమ గురుకుల బాలుర కళాశాలకు చెందిన విద్యార్థి మాదాసు శివశంకర్ జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాల్లో జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకు సాధించారు. చెంచు తెగకు చెందిన ఈ విద్యార్థి జాతీయ స్థాయిలో 1,419 ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎం. యాదగిరి, వైస్ ప్రిన్సిపాల్ వి. కేశవులు ఒక ప్రకటనలో తెలిపారు. చెంచు తెగ నుంచి తొలిసారిగా ఈ విద్యార్థి జాతీయ ర్యాంకు సాధించి ఐఐటీలో స్థానం పొందారని అన్నారు. సోమవారం కళాశాలలో ర్యాంకు సాధించిన శివ శంకర్‌ను కళాశాల అధ్యాపకులు శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు.

గోవుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలి

సైదాబాద్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): బక్రీద్ పండుగకు గోవుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ అఖిల భారత గోసేవా ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ జానకీ ధరావత్‌కు వినతిపత్రం అందజేశారు. గోవులను నిబంధనలకు విరుద్ధంగా సంతలలో కొనుగోలు చేసి పాతబస్తీ పరిసర ప్రాంతాలకు రాత్రి వేళల్లో తరలిస్తున్నారని పేర్కొన్నారు. గోవుల అక్రమ రవాణా నియంత్రణకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని కోరారు. గోరక్షణ చట్టాలను అమలు చేయాలని, గోవులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గోసేవా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి మల్లేష్‌గౌడ్, రాఘవేందర్, మాణిక్‌యాదవ్ పాల్గొన్నారు.

వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- అధికారులకు సబితారెడ్డి సూచన


అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే సబితారెడ్డి

సరూర్‌నగర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): రానున్న వర్షాకాలం నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం ఎమ్మెల్యే పీ.సబితారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం జిల్లెలగూడలోని తన క్యాంపు కార్యాలయంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధికారులు, కార్పొరేటర్లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబిత మాట్లాడుతూ నాలాల్లో వరద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న చెత్తాచెదారంతో పాటు పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని సూచించారు. ఎస్ఎన్‌డీపీలో భాగంగా చేపట్టిన నాలాల నిర్మాణంలోని బ్యాలెన్స్ పనులను పూర్తి చేయాలని అన్నారు. ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్ల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు-వాటి సక్రమ నిర్వహణ, తాగునీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సబిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ రఘునాయక్, కౌన్సిల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్లగంటి అర్జున్, కార్పొరేటర్లు శ్రీనివాస్‌రెడ్డి, స్వప్నావెంకట్‌రెడ్డి, దీపికాశేఖర్‌రెడ్డి, రోహిణీరమేశ్‌ముదిరాజ్, శివకుమార్, పవన్‌యాదవ్, భారతమ్మాకొమురయ్యయాదవ్, మమతాకృష్ణారెడ్డి, ఏనుగు రాంరెడ్డి, లలితాకృష్ణ, కవితారాంరెడ్డి, కోఆప్షన్ సభ్యులు రఘునందన్‌చారి, మర్రి జగన్‌మోహన్‌రెడ్డి, జ్యోతీఅశోక్, ఖలీల్ పాషా, మునిసిపల్ డీఈఈలు జ్యోతీరెడ్డి, యాదయ్య, ఏఈలు బిక్కూనాయక్, వినీల్ గౌడ్, మెట్రో వాటర్ బోర్డు డీఈఈ హరీశ్, ఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్కు స్థలం కబ్జాపై మాజీ ఎమ్మెల్యేకు ఫిర్యాదు


పార్కు స్థలం కబ్జాపై కేఎల్లార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నందిహిల్స్ కాలనీ ప్రతినిధులు

సరూర్‌నగర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్ 9వ డివిజన్‌లోని నందిహిల్స్ కాలనీ రోడ్ నంబర్.8లో గల 600 గజాల ఖాళీ(పార్కు) స్థలాన్ని కబ్జాదారి నుంచి కాపాడి పార్కు అభివృద్ధి చేయాలని నందిహిల్స్ కాలనీ సెంట్రల్ వెల్ఫేర్ అసోసియేషన్(ఎన్‌సీడబ్ల్యుఏ) ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు ఎసురేందర్‌రెడ్డి, పార్టీ నాయకుడు మట్ట సత్యనారాయణతో కలిసి కేఎల్లార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మొత్తం 2100 గజాల ఖాళీ స్థలాన్ని వదిలేయగా, దాంట్లో 600 గజాల స్థలాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకుడొకరు బైనంబర్లతో ప్లాటుగా నమ్మించి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల సదరు స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేశారని, అదేమని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఫిర్యాదు చేశారు. ఇక్కడి ఖాళీ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించడానికి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.17లక్షలు సైతం మంజూరు కాగా 2019లో మాజీ మంత్రి సబితారెడ్డి స్వయంగా శంకుస్థాపన చేశారని వారు గుర్తు చేశారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని వారు కేఎల్లార్‌కు ఫిర్యాదు చేశారు. కాగా దీనిపై మునిసిపల్ అధికారులతో మాట్లాడి ఖాళీ స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటానని కేఎల్లార్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు కాల్వ కృష్ణారెడ్డి, కార్యదర్శి ఎరువా జైపాల్‌రెడ్డి, నందిహిల్స్ ఫేజ్-2 అధ్యక్షుడు సిద్ధప్ప, మాజీ కార్యదర్శి తిరుపతిరాజు, ప్రతినిధులు రాంరెడ్డి, శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, రఘుమారెడ్డి, యాదగిరియాదవ్, కృష్ణారెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర ఇండియన్ స్కౌట్స్, గైడ్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

సికింద్రాబాద్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఇండియన్ స్కౌట్స్, గైడ్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సికింద్రాబాద్‌లోని అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆదివారం ఎస్‌జీఎఫ్ డోనర్, జీవిత కాల సభ్యుడు పి.ఎల్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ చార్టర్‌ను ప్రవేశపెట్టి నూతన సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా మక్ మెక్కి, నేషనల్ కౌన్సిల్ సభ్యురాలిగా వాణి, రాష్ట్ర అధ్యక్షుడిగా మలయాద్రి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా అక్షరవాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ వనజ, రాష్ట్ర ఖజానా అధికారిగా బీఎస్.రావు, రాష్ట్ర కార్యదర్శిగా జూహి, జనరల్ సెక్రటరీగా సీమ రాణి, జాయింట్ సెక్రటరీగా థెరిస్సా, కౌన్సిల్ సభ్యురాలిగా కనకదుర్గ, రాష్ట్ర కోఆర్డినేటర్‌గా మొహమ్మద్ ఖాసిం, మల్కాజిగిరి నుంచి సభ్యుడిగా భాస్కర్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మహిళల గిల్డ్ సభ్యురాలిగా డాక్టర్ నూరి మెహరున్నిసాలను ఎన్నుకున్నట్టు పీఎల్.శ్రీనివాస్ ప్రకటించారు.


ఎల్బీనగర్-బైరామల్‌గూడ లోలెవల్ ఫ్లైఓవర్‌పై పేరుకుపోయిన చెత్త

ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల్లో లోపించిన పారిశుధ్యం

ఎల్బీనగర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లలో పారిశుధ్య నిర్వహణ లోపించింది. ఎల్బీనగర్, బైరామల్‌గూడ, నాగోల్ ఫ్లైఓవర్లు, ఎల్బీనగర్, చింతల్‌కుంట అండర్‌పాస్‌లలో పేరుకుపోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగం నిర్లక్ష్యం వహిస్తుంది. దీంతో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లలో చెత్త చెత్త పేరుకుపోతుంది.

ఫ్లైఓవర్లపై కొనసాగుతున్న స్వీపింగ్

చంపాపేట, జూన్ 10(ఆంధ్రజ్యోతి): చంపాపేట, హస్తినాపురం డివిజన్‌లో ఎస్ఆర్‌డీపీ కింద నిర్మించిన పలు ఫ్లైఓవర్లపై జీహెచ్ఎంసీ అధికారులు స్వీపింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. కంచన్‌బాగ్ ఫిసల్ బండ మీదుగా చంపాపేట డివిజన్ మారుతీనగర్‌కాలనీ వరకు, సాగర్ రింగ్‌రోడ్‌లోని అలేఖ్య టవర్ ముందు ఉన్న పలు ఫ్లైఓవర్లపై రాత్రి వేళల్లో మిషన్ ద్వారా స్వీపింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. ఫ్లైఓవర్లపై రహదారి పరిశుభ్రంగానే దర్శనమిస్తుంది.

బార్ అసోసియేషన్ల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా కొండల్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా కోర్టులు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ బార్ అసోసియేషన్ల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాదులు కొండల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎం. రాజేందర్‌రెడ్డి, రంగారావు, రామారావు, లింగం, సత్యనారాయణరెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలి


కవాడిపల్లిలో ఇంటింటికీ తిరిగి బడిబాట కరపత్రాలను అందజేస్తున్న ఉపాధ్యాయులు

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కవాడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటికీ తిరిగి బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ స్కూల్‌లో అర్హులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం దశరథరెడ్డి, ఉపాధ్యాయులు స్వర్ణలత, రాములయ్య, గౌరి, సుజాత, జావిద్, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్తపేట, జూన్ 10(ఆంధ్రజ్యోతి): బడిఈడు పిల్లలను సర్కారు బడికి పంపాలని కొత్తపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పద్మారావు పిలుపునిచ్చారు. కొత్తపేటలో ఆయన ఆధ్వర్యంలో ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా టీచర్లు ఈనెల 6వ తేదీ నుంచి సోమవారం వరకు ర్యాలీతో పాటు ఇంటింటికీ తిరుగుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాలలో గల సదుపాయాలను వివరించారు. ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీచర్లు నిర్మల, సీహెచ్‌వీ సుశీల, ఎం.ఉపేందర్, శ్రీశైలం, సరిత, మల్లిక పాల్గొన్నారు.

ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా వసంత్‌కుమార్



అడ్డగుట్ట: రాష్ట్రంలోని కోర్టుల్లో ఉన్న సమస్యల్ని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వై.వసంత్ కుమార్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో వై.వసంత్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోయేషన్ అధ్యక్షుడిగా ఉంటూ కోర్టులో నెలకొన్న సమస్యలతో పాటు అర్జీదారులు, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ కోర్టు తోటి సీనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

కేంద్ర మంత్రులకు అభినందనలు

హయత్‌నగర్, జూన్ 10(ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఢిల్లీకి వెళ్లిన మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళ్లెం రవీందర్‌రెడ్డి, వన్‌పల్లి శ్రీనివాస్‌రెడ్డిలు కిషన్‌రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
SA No.672 of 2017

Between:
S. Kashinatham ... Petitioner/Appellant
AND
M.T.V. Sridhar & others .... Respondents/Respondents

To
K. Jitendhar Reddy, S/o K. Ram Reddy, Aged about 29 years, Occ: Student, R/o H.No.7-3-33, Plot No.16, Mallikharjuna Nagar, Bairamalguda Village, Saroornagar Mandal, Ranga Reddy District.
... Respondents

Whereas the above named petitioner/Appellant filed SA No.672 of 2017 against the Judgment and Decree passed in A.S. No.157 of 2007 dated 01-04-2009 on the file of the I Additional District & Sessions Judge-cum-Metropolitan Sessions Judge, Ranga Reddy District wherein the learned Judge reversed the judgement in OS No.1449 of 2003 dt.22-02-2007 on the file of the I Addl. Senior Civil Judge, Ranga Reddy District. The said SA No.672 of 2017 is posted to 24-06-2024 for your appearance and counter if any. You are hereby directed to appear before the Hon'ble High Court for the State of Telangana at Hyderabad at 10-30 AM on 24-06-2024 either in person or through your advocate, failing which the matter will be adjudicated on merits in your absence.

Sd/- (CH. RAVINDER)
COUNSEL FOR THE PETITIONER/APPELLANT
H.No.10-41/2/A, Patel Nagar, New Gaddiannaram Colony, Dilsukhnagar, Hyderabad-500060.
Hyderabad
Date:10-06-2024